


# 16 నుంచి జిల్లా అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 12, ప్రభాతవార్త:**

జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొనే అండర్ 14 మరియు 16 బాల,బాలికల అథ్లెటిక్స్ సంగారెడ్డి జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 16,17 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.డి.జావేద్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎంపిక చేసిన జట్టు వచ్చే నెల 12 నుండి 14వరకు బీహార్‌లోని పాట్నాలో జరిగే 18వ జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటాయని ఆయన తెలిపారు. ఇందులో పాల్గొనే బాల,బాలికలు ఈనెల 15వతేదీలోగా వంద రుపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికలు సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతాయని ఎం.డి.జావిద్‌అలీ తెలిపారు. మరిన్ని వివరాల కోసం 98493 55586 నెంబరును సంప్రదించాలని కోరారు.

## అత్తింటి వేధింపులకు భర్తకు జైలు

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** భర్త అదనపు కట్నం కోసం భార్యను వేధించడంతో భర్త కటకటాల పాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన కుశలను కర్ణాటకలోని బీదర్‌లోని విద్యానగర్ కాలనీలో నివాసం ఉండే మంతాల్కర్ పూర్ణేష్‌తో 20 సంవత్సరాల క్రితం 20 తులాల బంగారం, 1లక్ష నగదు, సమాగ్రిని అందించి వివాహం జరిపించారు. పెళ్లయిన రెండేళ్ల తర్వాత నుంచి కుశలకు అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు షురూవయ్యాయి. మానసికంగా, శారీరకంగా కుశలను భర్త పూర్ణేష్, అత్త పూర్ణమ్మ, భర్త సోదరుడు వెంకటేష్‌లు వేధించడం ప్రారంభించారు. అత్తింటి వేధింపులకు తట్టుకోలేని కుశల21 జులై 2017లో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేశారు.కోర్టులో కేసుకు సంబంధించి ఆదారాలు అందచేయడంలో ఎస్ఐ,కోర్టు కానిస్టేబుల్‌లు సఫలీకృతులవడంతో కేసు పూర్వాపరాలను విచారించిన న్యాయస్థానం సోమవారం కోర్టు జెఎఫ్‌సిఎం జి అనూష తీర్పును వెల్లడిస్తూ భర్తకు 3నెలల కారాగారశిక్షతో పాటురూ.1వేయి జరిమానాను విధించారు.



విలేఖరులకు టిఆర్ఎస్ అభ్యర్థిబి-ఫాంను ప్రదర్శిస్తున్న పోలీసు రామచందర్

## టిఆర్ఎస్ సంగారెడ్డి అభ్యర్థిగా రామచందర్

**-పార్టీ జిల్లా కన్వీనర్‌గా అవకాశం**

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రక్షణ సమితి (టిఆర్ఎస్) జిల్లా కన్వీనర్‌గా సంగారెడ్డికి చెందిన పోలీసు రామచందర్‌కు ఆ పార్టీ అవకాశం కల్పించింది. వచ్చే శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు పోలీసు రామచందర్‌కు అవకాశం కల్పిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ బిఫాంను అందచేసినట్లు టిఆర్ఎస్ జిల్లా కన్వీనర్ పోలీసు రామచందర్ వివరించారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మంజీర హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామచందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడంలో ఆరితేరిందని, దళిత బంధు అంటూ దళితులను మోసం చేస్తోందన్నారు. దళితులందరితో పాటు బిసి, ఎస్టీ, మైనార్టీలకు సైతం బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. 5 ఎకరాల వరకే రైతు బంధును అమలు చేయాలని, ఆపై ఉన్న వారికి ప్రభుత్వం నిధులు దారపోయవద్దని సూచించారు. 2018 శాసన సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తనకు నియోజకవర్గ ఓటర్లు ఆదరించారని, వచ్చే శాసన సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు, ఓటుర్లు తనకు శాసన సభ మెట్లు ఎక్కేలా ఆదరించాలని వినతి చేశారు.జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి తన వంతు సేవలందిస్తానన్నారు.

## దళితుల భూములపై అధికారుల చేతివాటం!?

**-కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి,ఠాణలో ఫిర్యాదు**

**-సరిచేస్తామంటూ తహసీల్ అధికారుల ఒప్పందం**

**హుస్నాబాద్(కోహెడ),డిసెంబర్12,ప్రభాతవార్త:** హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కాచాపూర్‌లో ఓ దళిత రైతు భూమిని అమ్యా మ్యాలు అందుకుని వారి భూమి యజమాని బంధువుకు అప్పనంగా తహసీల్ అధికారులు అప్పగించిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన కాచాపూర్‌లోని 152/2 సర్వేనెంబర్‌లో చోటుచేసుకుంది.కాచాపూర్‌లోని జేరిపోతుల రాజయ్య జేరిపోతుల ఎల్లయ్య అను అన్నదమ్ములు కాగా వీరికి వారసత్వ హక్కుగా ఈ భూమిని వారి తండ్రి అప్పగించాడు. ఇందులోని భూమిలోని 24 గుంటల జేరిపోతుల రాజయ్య భూమిని కోహెడ మండలంలోని తహసీల్ అధికారులైన బండి రమేష్,ధరణి హరీష్‌లు కుమ్మకై జేరి పోతుల ఎల్ల్యయ్యకు పట్టా చేశారు.ఈ భూమి విషయంపై రాజయ్య కుమారులు సుమన్ తహసీల్ అధికారులను సంప్రదించి 152/2క సంబంధించిన పహణీ పట్టాలను తమకు ఇవ్వాల్సిందిగా ఆర్థించగా తహసీల్ అధికారులు ససేమిరా అనడంతో రాజయ్య కుటుంబీకులు సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను ఇటీవల సంప్రదించగా జిల్లా కలెక్టర్ ఈ సమస్యను తెలుసుకుని కోహెడ తహసీల్ అధికారులను పిలిచి చీవాట్లు పెట్టి ఈ విషయంలో తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం.ఇదే కాకుండా అనంతరం తమకు న్యాయం చేయాలంటూ ఈ భూమి విషయంపై కోహెడ పోలీస్‌స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీస్‌స్టేషన్‌లో ఈ భూమిని సమస్యను పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరిస్తామని రాజయ్య భూమిని అతనికే సవరించి అప్పగిస్తామని ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం.ఈ విషయంపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి ఈ అక్రమ వ్యవహారంపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధిత కుటుంబీకులు వేడుకుంటున్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం వార్షిక సభలను జయప్రదం చేయాలి : అధ్యక్షులు ఆశన్న గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఆశన్నగౌడ్ తదితరులు

**నారాయణఖేడ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఈనెల 13వ తేది నేడు మంగళవారం హైదరాబాద్‌లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం 65వ వార్షికోత్సవ మహా సభలను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ కల్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నారాయణఖేడ్‌లో లక్ష్మాగౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం 1957లో మొదటి రాష్ట్ర మహసభ జరుపుకున్నారు. 65 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాటి నుంచి నేటి వరకు సంఘం చేసిన పోరాటాలు సాధించిన విజయాలు భవష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.గౌడ కులస్థుల అభివృద్ధి కోసం కల్లు గీత కార్మికుల సంక్షే మం కోసం, ఉపాధి పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి అమరులైన వారి కుటుంబాలకు ఆత్మీయ సన్మానం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు అభినందన కార్యక్రమం సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కల్లు గీత మహాసభలకు రాష్ట్ర ప్రోహిభిషన్ శాఖ మత్యులు శ్రీనివాస్ గౌడ్, వివిధ రాష్ట్ర నాయకులు హాజరవు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పా ల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజన్నగౌడ్, బీసీ కార్పొరేషన్ వెల్ఫేర్ బోర్డు కమిటీ మెంబర్ నర్సింహగౌడ్, నారాయణఖేడ్ డివిజన్ నాయకులు లక్ష్మాగౌడ్, భూమాగౌడ్, సాయిగౌడ్, భాస్క రగౌడ్ , హన్మడౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**మనూర్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఈ నెల 14న మండల సాధారణ సర్వసభ్య సమవేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శార్జిలోద్దిన్ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 12గంటలకు జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరవుతు న్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి మండల సభ్యులు హాజరుకావాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమయానికి విధిగా హాజరుకాతమ శాఖాలకు సంబంధించిన పూర్తి నివేదికలతో సమావేశానికి విధిగా హాజరుకా వాలని ఎంపిడిఓ సూచించారు.

# ఆయూష్‌కు మంచి భవిష్యత్తు

## వైద్య సేవలో తెలంగాణను ముందుంచడమే లక్ష్యం : మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేటలో రూ. 15 కోట్లతో 50 పడకల ఆయూష్ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల అవరణలో ప్రభుత్వ కేంద్రీయ ఔషధ గిడ్డంగి, 50 పడకల ప్రభుత్వ భవన నిర్మాణాలకు సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. అయూష్‌కు మంచి భవిష్యత్తు ఉందని మారుతున్న కాల పరిస్థితుల నేపథ్యంలో సంప్రదాయ వైద్యానికి రోజు రోజుకూ ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ప్రజలు సంప్రాదాయ వైద్యంపై అసక్తి చూపుతున్నారని ప్రాముఖ్యత గుర్తించిన ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. అయూష్ అయుర్వేదం, యోగ, నాచురోపతి, యునాని, సిద్ధ, హోమియో దేని ప్రత్యేకత దానిదేనని తెలిపారు. నాణ్యమైన సంప్రదాయ వైద్యం అందించే రాష్ట్రంగా తెలంగాణను నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి వైద్యానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిపేలా ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. వివిధ రాష్ట్రాల నుంచి హైదారాబాద్‌లో వైద్యం పొందేందుకు హెలికాప్టర్లలో రోగులు వస్తున్నారని తెలిపారు. సిద్దిపేట తరహాలోనే వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లిలో 50 పడకలతో కూడిన అయూష్ అసుపత్రులను ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 834 ఆయూష్ డిస్పెన్సరీలు, 5 కళాశాలలు, 4 రీసెర్చ్ ఆసుపత్రులు ఉన్నాయన్నారు. అయుర్వేదంలో పంచకర్మ విధానం ద్వారా వెన్నుముక కీళ్ల సమస్యలు, పక్షవాతం, దీర్ఘకాలిక రోగ సమస ్యలకు చికిత్సలు అం దించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అసుపత్రుల్లో ఉచితంగా అందించే మందుల సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు. ఇప్పటి వరకు 720గా ఉన్న జాబితా 843కు పెంచిందన్నారు. ఈఎంఎల్ 311, ఎంఎంఎల్ 532 మందులు ఉన్నాయని దీంతో కొత్తగా 123 రకాల మందులు ప్రభుత్వ అసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా రూ.20 కోట్లతో బయో మెడికల్ ఎక్విప్‌మెంట్ మెయింటనెన్స్ పేరిట వైద్య పరికరాల నిర్వహా ణకు పాలసీ రూపొందించినట్లు తెలిపారు. అసుపత్రుల్లో కొత్త డైట్, శానిటేషన్ పాలసీ సైతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. 20 ప్రభుత్వ అసుపత్రుల్లో మురుగు శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.134 కోట్లతో అనేక కార్యక్రమాలు వైద్యాభివృద్ధిక వినియోగి స్తున్నట్లు వివరించారు.



కేంద్రీయ ఔషధ గిడ్డంగి, 50 పడకల ప్రభుత్వ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

### వైద్య విద్య, వైద్య సేవలలో గణనీయంగా అభివృద్ధి సాధించాం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్దతో వైద్య విద్య, వైద్య సేవలపై దృష్టి సారించడంతో రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య సేవలలో గణనీయంగా అభివృద్ధిని సాధించామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. సిద్దిపేట మెడికల్ కళావాలలో మొదటి పీజీ బా ్యచ్, పీజీ స్టూడెంట్స్ ఇంట్రడక్షన్ ప్రోగ్రామంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట మెడికల్ కాలేజ్ వన్ అఫ్‌ది యంగ్ మెడికల్ కాలేజ్ అన్నారు. మొదటి యేడాదిలోనే సిద్దిపేట మెడికల్ కాలేజ్‌కు రికార్డు స్థాయిలో 57 పీజీ సీట్లు వచ్చాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించుకున్నామన్నారు. వచ్చే యేడాది మరో9 మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తామన్నారు. 33 జిల్లాలో 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ విమలాథామస్, డిఎంహెచ్‌ఓ కాశీనాథ్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో రెవెన్యూ యంత్రాంగం

**- అక్రమార్కులకు చుట్టాలవుతున్న చట్టాలు**

**- కాగితాలకే పరిమితమవుతున్న అసైన్డ్‌మెంట్ చట్టాలు**

**హత్నూర డిసెంబరు 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములు కొనొద్దు, అమ్మొద్దు అనే చట్టాలు కొందరు అక్రమార్కులకు చుట్టాలవుతున్నాయి. ప్రభుత్వ ఎన్ని నిబంధనలు తెచ్చినా, వాటిని అమలు చేసే అధికారుల్లో చిత్తశుద్ధి కరువవ్వడంతో ప్రభుత్వం చేస్తూన్నా చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. అక్రమార్కుల చర్యల ముందు ప్రభుత్వ అదేశాలు ఆపహాస్యం పాలవుతూన్నాయనే ఆరోపణలున్నాయి. అధికారుల అలసత్వాన్ని అసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు మాత్రం తమ ప్రయత్నాలను మాత్రం ఆపడంలేదు. భూమీలేని పేదలకు అసైన్డ్ చేసినా, ప్రభుత్వ భూములు కొన్ని నిభంధనలకు విరుద్దంగా అక్రమార్కుల కబ్జాల్లో ఉన్నాయని పులువురు ఆరోపిస్తునా న్నరు.. ప్రభుత్వ నిభందనలు, ప్రభుత్వం అదేశాలపై ఖచ్చితమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ భూమీని అక్రమార్కుల ఖబ్జాలో పోకుండా, అసలైన భూమీలేని లబ్దిదారులకు భూపంపిణి పథకం ద్వారా పంపిణి చేయవచ్చునని పలువురు సూచిస్తున్నారు. కాని సంబంధింత ప్రభుత్వ అధికారులకు ఖబ్జాదారుల పై ధృష్టిపెట్టేంతా సమయం దొరకడంలేదు. పట్టనట్లుగా అధికారులు వ్యవహారిస్తుండటంతో హత్నూర మండలంలోని వివిద గ్రామాలలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అసైన్డ్‌భూముల చేతులు మారడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

ఎన్నిసార్లు చూసినా అవేప్రకటనలు, అవేఆదేశాలు కాని పరిస్థితులు మాత్రం మార్పురావడంలేదని అయా గ్రమాల ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల అదేశాలు మాత్రం కాగితాలకే పరిమతమవుతున్నాయని విమర్శిస్తున్నారు. రోజులు, నెలలు గడిచినా, పరిస్థితుల్లో ఏలాంటి మార్పు మాత్రం రావడంలేదని విమర్శిస్తున్నారు. సమీక్షలు, సమావేశాలు ఏన్ని జరిగినా అధికారుల్లో చిత్తుశుద్ధిలోపం, పెరిగిన అలసత్వంతో కోట్లాది రుపాయాలు విలువైన భూములు అన్యాక్రాంతమవుతూన్నాయి. రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు పలుసార్లు ప్రభుత్వ అన్యాక్రాంతంపై సమీక్షలు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు అదేశించినా, హత్నూర మండలంలోని వివిద గ్రామాలలోని ప్రభుత్వభూములు యాదేచ్చగా అన్యాక్రాంతమవుతూ న్నాయి. కోట్లాది రుపాయాల విలువై ప్రభుత్వ వ్యవసాయా భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. అయినా అధికారుల్లోమాత్రం చలనం లేదు. కొట్లాది రుపాయాల విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతులోకి మారుతున్నా, సంబందిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సంబందిత ఉన్నతాదికారులు చెప్పె విషయాలకు, స్థానిక అధికారుల చర్యలకు పొంతన లేకుండా పోతోంది.

ప్రభుత్వ భూములు ఆన్యాక్రంమైతే సంబందిత అధికారులే బాద్యులని పలు సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అదేశించినా, హత్నూర మండలానికి సంబందించిన అధికారుల్లో మాత్రం స్పందన కరవైంది. ప్రభుత్వ భూముల అన్యాక్రాంను అరికట్టాలనే అధికారుల అదేశాలు మాత్రం హత్నూర మండలంలో మాత్రం కాగితాలకే పరిమిత మవుతున్నాయని మండలంలోని వివిద గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములు కొనొద్దు, అమ్మోద్దు అనే చట్టం ఇక్కడ అక్రమార్కులకు చుట్టంగా మారుతూందనే ఆరోపణలున్నాయి. హత్నూర మండలంలోని వివిద గ్రామాలలోని అసైన్డ్ భూములు క్రమవిక్రయాలు సర్వసాధరణంగా మారయనే ఆరోపణలున్నాయి. హత్నూర మండలంలో 38 గ్రామ పంచాయతీలు ఉండగా, 33 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మండలంలోని వివిద గ్రామాలలో పరిధిలో 262 కుంటలు ఉండగా, 30 పెద్దచెరువులు ఉన్నాయి. తెలంగాణ రా ష్ట్రంలో ఏమండలంలో లేనివిధంగా హత్నూర మండలంలోనే అత్యదికంగా 30 చెరువులు ఉన్నాయని ఇరిగేషన్ ఆధికారులు పెరో ్కంటున్నారు. మండలం పరిధిలోని వివిద గ్రామాలలో సూమారు 52వేల 500వందల ఎకరాల వ్యసాయభూమీ ఉండగా, ఇందులో 33వేల ఎకరాలు ఖుష్కి భూమీ కాగా, 8వేల 7వందల ఎకరాలు తరి భూమీ ఉంది. మిగితా మిగులు భూమీ వ్యవసాయోతరా భూమీగా ఉంది. హత్నూర మండలంలోని వివిద గ్రామాలోని వ్యసాయా భూమీ గ్రామాల వారిగా ఇలా ఉంది.సుమారుగా.. సేరిసిరిపురం 99, సరిపురం 3794, లింగాపూర్ 1137, చీక్‌మద్దూర్ 1108, కొన్యాల 2049, పన్యాల 2690, మాదురా 891గోవింద్‌రాజ్‌పల్లి 1289, నాగుల్‌దేవులపల్లి 876, సికింద్లాపూర్ 2674,హత్నూర 4927, కాసాల 3661, దేవులపల్లి 862, దౌల్తాబాద్ 1151, మంగాపూర్ 1511, నస్తీపూర్ 922,ముచ్చర్ల 938, తాహెర్‌ఖాన్‌పేట 198, మల్కపూర్ 461, రెడ్డిఖనాపూర్ 1762, బోర్పట్ల 2796, పల్పనూర్ 1034, గుండ్లమాచునూర్ 2098,చందాపూర్ 1016, తుర్కలఖనాపూర్ 1787, సాదుల్‌నగర్ 153, చింతల్‌చెరువు 4253, యొల్లమ్మగూడ 1985, కొడిపాక 1252, నాగారం 981, శేర్‌ఖాన్‌పల్లి, రోయ్యపల్లి 943,అక్వంచగూడ 294 ఎకరాలుగా ఉంది.



హత్నూరలోని తహసిల్దార్ కార్యాలయం



బాల రక్షణ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 18 నుంచి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం క్యాటారాక్ట్ అపరేషన్లు చేయించుకున్న సుమారు 300 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసి మాట్లాడారు. పేదల కష్టాలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కంటి క్యాటారాక్ట్ అపరేషన్లు ఉచితంగా చేయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 3 వేల మందికి క్యాటారాక్ట్ అపరేషన్లు చేయించి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదలకు స్వంత డబ్బులతో అద్దాలు పంపిణీ చేస్తూ సేవ చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజా శర్మ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కాశీనాథ్, టిఆర్ఎస్ నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, కొండం రవీందర్‌రెడ్డి, మేడికాయల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

సిద్దిపేట జిల్లా జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో రూ. 4 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్ భవనంతో పాటు బాల రక్షణ భవన నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఎస్ఎంహెచ్ హాస్టల్‌లో మంచి నీటి ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

### బ్రాహ్మణ సంక్షేమ భవనాన్ని ప్రారంభం

జిల్లా కేంద్రంలోని కోటిలింగాల దేవాలయం సమీపంలో నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ భవనంను రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. అయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జెసి ముజామిల్‌ఖాన్, కౌన్సిలర్లు వరాల కవితసురేష్, బింగి బాల్‌లక్ష్మీ, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, టిఅర్ఎస్ నాయకులు కడవెర్గు రాజనర్సు, వరాల సురేష్, గంప రామచంద్రం, రాజేశం పాల్గొన్నారు.

## రాయిపల్లిలో రోడ్డు పనులకు శ్రీకారం



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లి (డి) గ్రామంలో డిఎంఎఫ్‌టి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ రాయిపల్లి (డి) గ్రామంలో 25లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సు క్కమ్మ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎంజి రాములు, మండల యువత అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాచయ్య, ఎంపిటిసి సభ్యులు రాములు, హెగ్గల్లి సర్పంచ్ రాజు, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణెమ్మ, ఏసురత్నం, నాయకులు మోహన్‌రెడ్డి, విజయ్, రాంచందర్, ఇబ్రాయిల్ బాబి, చిరంజీవి, చంద్రయ్య, సత్యం ముదిరాజ్ పాల్గొన్నారు.

# ఖేడ్‌లో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



టీపీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఖేడ్ పట్టణంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి కుమారుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షులు పదవి రావడంతో నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వాగతం పలికారు. అనంతరం మిఠాయిలు తినిపించి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి. సంజీవరెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవి దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు పదవి ఇచ్చినందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సోనియా గాంధీలతో పాటు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ, మాజీ ఎంపీ సురేష్ శెట్కార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తామన్నారు. ఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామాన ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్ర శేఖర్‌రెడ్డి,కె.భోజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్‌సేట్, వివేకనంద, సద్దాం, కిషన్ రాథోడ్, అ శోక్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాపురం రాజు, యూత్ కాంగ్రె స్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లవి పరశురాం రాథోడ్, గుండేరావు, షాదుల్, మనోహర్, నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందజేస్తున్న సం క్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగాఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, పథకం చెక్కులు, నిజాంపేటలో సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మహారెడ్డిరోషన్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ చారి, ఉప సర్పంచ్ రాంచందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ఉన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ముఖ్యమంత్రి సహాయనిధి చేదోడువాదోడుగా నిలుస్తుంది : మంత్రి మల్లారెడ్డి



లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**నాగారం డిసెంబర్12,ప్రభాతవార్త :**
ఆసుపత్రి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి చేదోడు వాదోడుగా నిలుస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి చొరవతో మున్సిపాలిటీకి చెందిన ఎం కుమారస్వామికి సిఎం రిలీఫ్ ఫండ్ మంజురైనది.సోమవారం మంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురైన లక్ష రూపాయల చెక్కును మంత్రి మల్లారెడ్డి,చైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్,శ్రీధర్,వామన్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి శంకర్‌ను అభినందించిన నేతలు



టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వీర్లపల్లి శంకర్‌ను సన్మానించి అభినందిస్తున్న కాంగ్రెష్ నాయకులు

**నందిగామ డిసెంబర్12,ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వీర్లపల్లి శంకర్‌ను సోమవారం పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు అభినందనలు తెలిపుతూ ఘనంగా సన్మానించారు.జనసేవకునిగా అనునిత్యం పనిచేస్తూ,కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తర్చిదిద్దడంలో శంకర్ ముందు వరసలో ఉనాన్నరని జనం నాడిలా పని చేస్తున్న ఆయనకు పదివి వరించడం హర్షం చదగినదని నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా వేసి శాలువాలతో సత్కరించారు.సన్మానించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమారస్వామి గౌడ్,చంద్రాపాల్ రెడ్డి,కొత్తూరు మాజీ సర్పంచ్ జె.సుదర్శన్ గౌడ్,కొత్తూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు బొమ్మగల్ల నర్సింహ్మాలు ఉన్నారు.అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి కుమారుడు జిల్లెల మనోజ్ రెడ్డి ఎంగేజ్‌మెంట్ వేడుకల్లో పాల్గొన్ని ఆశీర్వదించారు.

## అర్హులకే డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలి

**-ఎంఐఎం తాలూకా అధ్యక్షులు గుల్షన్**



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం తాలూకా అధ్యక్షులు

**కొడంగల్,డిసెంబర్ 12ప్రభాతవార్త**
అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్ళు మంజూరీ చేయాలని ఎంఐఎం తాలూకా అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్‌లో డబుల్‌బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ ప్రక్రియ ప్రారంభం కావడంతో అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్ళను అందించాలని కోరారు.ఎవరు పడితే వారికే డబుల్‌బెడ్ రూం ఇళ్ళను కేటాయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.సంభందిత అధికారులు పూర్తి పరిశీలనతో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి పార్టీలకతీతంగా అర్హులైన వారికి మాత్రమే ఇళ్ళు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో ఎంఐఎం పార్టీ అద్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోట్‌పల్లిలో అమ్మవారి పుస్తెలు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు



కోట్‌పల్లి మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయంలో పూస్తేను గుర్తు తెలియని వ్యక్తులు దోంగలించడంతో సంఘటన స్థలానికి చేరుకోని దర్యాప్తు చేస్తున్న స్థానిక ఎస్సై సత్యనారాయణ రాజు,

**కోట్‌పల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
కోట్‌పల్లిలో మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారి పూస్తేను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన ఆదివారం నాడు రాత్రి చోటు చేసుకుంది.మార్కండేయ గుడిలో శివలయంలో విగ్రహల ధ్వంసం జరిగిన సంఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని పోచమ్మ గుడిపై గుర్తు తెలియ వ్యక్తులు ఆదివారం నాడు రాత్రి గుడి తాళం విరగోట్టి అమ్మవారి బంగారు పూస్తేలు ఎత్తుకెళ్లారు. అయితే గతంలో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు నిధితులు గుర్తుంచని పరిస్థితి ఉందని మండల వాసులు పేర్కోంటున్నారు. పోచమ్మ దేవాలయంలో మరోక ఘటన జరగడం దుర దృష్టికరం అని స్థానికులు వాపోతున్నారు. ఇట్టి సంఘటనలో పోలీసులు కఠినంగా వ్యవహరించి నిధితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ రాజు పేర్కోన్నారు,

## ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

**కొందుర్గు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని ముట్పూరు గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. మహాపడి పూజ సందర్భంగా ముట్పూరు గ్రామంలో అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగిపోయింది. గ్రామస్థులందరూ పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంరెడ్డి, సర్పంచి, నర్సింహారెడ్డి, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజ చేస్తున్న స్వాములు

# తాండూరు ఎమ్మెల్యే టికెట్ రోహిత్‌రెడ్డికే

**- సిట్టింగ్‌లకే టికేట్ అంటూ సిఎం కెసిఆర్ 100సార్లు చెప్పారు**
**- ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యేతో కలిసి పనిచేస్తారు**
**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

**తాండూరు, డిసెంబరు 12, ప్రభాతవార్త :**
తాండూరు ఎమ్మెల్యే టికేట్ రోహిత్‌రెడ్డికే వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్ అన్నారు. సోమవరం తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, అధికార ప్రతినిధి వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం), సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి తదితరులు విలేకరులతో మాట్లాడారు. తాండూరు ఎమ్మెల్యే టికేట్ నాకే వస్తుందని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఖండించారు. గత 40ఏళ్లుగా తాండూరు ప్రాంతంలో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి గత మూడేళ్లుగా చేసి చూపిస్తున్నారని అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి, నర్సింగ్ కాలేజీ, ఐటీఐ కాలేజీ, బంజారా భవన్, బీసీ భవన్, దళిత భవన్‌తో పాటు పారిశ్రామిక వాడ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ తదితర అభివృద్ధి పనులు రోహిత్‌రెడ్డి ఆద్వర్యంలోనే కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి గత 30ఏళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగినా తనను నమ్ముకున్న కార్యకర్తలను ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తనను నమ్ముకొని వచ్చిన నాయకులకు జిల్లా స్థాయి పదవులు ఇప్పించారని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్సీ వర్గానికి చెందిన నేతలు ఎమ్మెల్యే వర్గంలో చేరుతున్నారని, దీనిని జీర్ణించుకోలేక తన క్యాడర్ పడిపోతుందనే ఉద్దేశంతో కార్యకర్తలను మభ్య పెట్టేందుకు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తనకే ఎమ్మెల్యే టికేట్ వస్తుందని తెరపైకి తీసుకువస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకే టికేట్ ఇస్తామని ఇప్పటికే 100సార్లు చెప్పారని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికు టికేట్ వస్తుందని, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి వస్తారన్నారు. ఇందులో ఎలాంటి అపోహలేదని, అబద్దాల మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ చైర్మన్ రజాక్, మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రాజన్‌గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్ పాల్గొన్నారు.

# క్రీడాపోటీలతో క్రీడాకారుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి

**- వైస్ ఛాన్సలర్**
**6 వ ఆర్‌డీసీ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల ముగీంపు**
**సమావేశంలో విజేతలకు బహుమతుల పంపిణీ**




అంకుశాపూర్‌లోని 6 వ ఆర్‌డీసీ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న పాలమూరు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని పాలమూరు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ పరిధిలోని మహేంద్ర హిల్స్ రెసిడెన్సియల్ డిగ్రీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఆరవ ఆర్‌డీసీ స్టేట్ లేవల్ క్రీడా పోటీల ముగీంపు కార్యక్రమం సోమవారం జరిగింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు రాష్ట్రంలోని దాదాపు 30 డిగ్రీ మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. ముగీంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమూరు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఎదైనా క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించే క్రమంలో రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు కళాశాలలు నెలకొల్పిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ గురుకుల పాఠశాలలు నెలకొల్పి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు ఇండియన్ కబడ్డీ జట్టు కోచ్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కె. శారద, కళాశాల ఓఎస్‌డీ బానుప్రసాద్, స్పోర్ట్స్ ఆఫీసర్ రామ్‌లక్ష్మణ్, నోడల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శేషుకుమారి, మహింద్ర హిల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిరూపమ, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిరామ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నిరూపమ మాట్లాడుతూ క్రీడాపోటీల్లో విజేత జట్ల వివరాలు వెల్లడించారు. కబడ్డీలో ప్రథమ విజేతగా ఖమ్మం, ద్వితీయ విజేతగా కొత్తగూడెం, ఖోఖోలో విన్నర్‌గా భువనగిరి, రన్నర్‌గా మహబూబ్‌నగర్ జట్లు, వాలీబాల్‌లో విన్నర్‌గా ఇబ్రహీం పట్నం, రన్నర్ వరంగల్ వెస్ట్, హ్యాండ్ బాల్ పోటీలో విన్నర్‌గా మహేంద్ర హిల్స్, రన్నర్‌గా ఖమ్మం, టెన్నికాయిట్ పోటీలో విన్నర్‌గా నిజామాబాద్, విన్నర్‌గా ఆర్మూర్ జట్లు గెలుపొందాయి. క్యారమ్స్ పోటీలో విన్నర్‌గా వరంగల్ వెస్ట్, రన్నర్‌గా జగద్గీర్ గుట్ట జట్టు, చెస్ విన్నర్‌గా సూర్యపేట్, రన్నర్‌గా వికారాబాద్ జట్టు, టెబుల్ టేన్నిస్ విన్నర్‌గా నిజామాబాద్ జట్టు, రన్నర్‌గా కామారెడ్డి జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.

# 21 నుంచి అతి రుద్ర మహాయజ్ఞం

**-భారతదేశంలోనే 3వ యజ్ఞస్థలిగా వికారాబాద్**
**-ఆద్మాత్మిక సేవా మండలి సభ్యులు చిగుర్లపల్లి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆధ్యాత్మిక సేవామండలి సభ్యులు చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, సుభాష్ పంతులు

**వికారాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
అతి రుద్ర మహాయజ్ఞం ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు వికారాబాద్ పట్టణం చిగుర్లపల్లి మైదానంలో నిర్వహించనున్నట్లు ఆధ్మాత్మిక సేవామండలి సభ్యులు చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, సుభాష్ పంతులు తెలిపారు. సోమవారం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అతిరుద్ర మహాయజ్ఞం గతంలో శ్రీరాముడు నిర్వహించగా, తదనంతరం పుట్టపర్తిలో పుట్టపర్తి సాయిబాబా నిర్వహించారని, ప్రస్తుతం ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో వికారాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 3వ అతిరుద్ర యజ్ఞస్థలిగా వికారాబాద్ పట్టణం చరిత్రలో నిలువనున్నట్లు వారు పేర్కొన్నారు. యజ్ఞం వల్లనా వర్షం, వర్షం వల్లనా అన్నం, అన్నం వలనా సకల జీవరాశులు ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లుతాయని భగవద్గీతలో భగవానుడు తెలుపడం జరిగిందని వారు గుర్తు చేశారు. గత 11 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సవామండలి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేక యజ్ఞం నిర్వహించడం జరిగిందని, 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అతిరుద్ర మహాయజ్ఞం చేపట్టేందుకు సేవామండలి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21వ తేదీ బుధవారము ఉదయం 5 గంటలకు ఓంకారం,5.30 గంటలకు నగర సంకీర్తన, 7 గంటలకు గణపతిపూజ, పుణ్యాహవాచనము. మాతృక, నాంది. అఖండ దీపారాధన, ధ్వజారోహణము, గోపూజ, అంకురార్పణ, యాగశాల ప్రవేశము. నవగ్రహ, సుదర్శన, రాజశ్యామల,బ్రహ్మాది మండల, యోగినీ, వాస్తు, క్షేత్రపాల, నవార్ణవ మండపముల స్థాపన, అగ్నిప్రతిష్ఠ, మహాన్యాస పూర్వక సంతత ధారాభిషేకము, చతుర్వేద పారాయణము ప్రారంభము, మధ్యాహ్నం 3 గంటలకు మహాగణపతి హవనము, అతిరుద్ర స్వాహాకారము శతచండీ రాజశ్యామల మహాసుదర్శన, సంకల్పిత దేవతా హవనములు, రాత్రి 7 గంటలకు మహా మంగళహారతి, వేదసేవ ఆశీర్వచనము, తీర్థప్రసాద వితరణ, 8 గంటలకు అఖండ భజన వకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 22 నుంచి 25వ తేదీ వరకు ఉదయం 5 గంటలకు ఓంకారము, సుప్రభాతము. నగర సంకీర్తన. ఉదయం 7 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, అతిరుద్ర (మహాయజ్ఞ) స్వాహాకార సహిత శతచండీ, రాజశ్యామల, మహాసుదర్శన, సంకల్పిత దేవతా హవనములు, లలితా, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణములు, సాయంత్రం 4 గంటలకు అతిరుద్ర స్వాహాకార సహిత సంకల్పిత హవనములు, 6 గంటలకు కళ్యాణోత్సవము, 7 గంటలకు మహా మంగళహారతి, వేదసేవ, 7.30 గంటలకు ప్రవచనములు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 26వ తేదీ రోజు వారి పూజా కార్యక్రమాలతో పాటు సాయంత్రం 6 గంటలకు పార్వతీ పరమేశ్వరుల దివ్య రథ శోభాయాత్ర జరుపన్నుట్లు తెలిపారు. 27వ తేదీ సుప్రభాతముతో ప్రారంభమై ఆవాహితా దేవతా పూజలు, హవనములు, బలిపూజ, 11.30 గంటలకు మహాపూర్ణాహుఇ తోపాటు అవభృథం, మహాశీర్వాదము, ఋత్విక్కుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు విశిష్ట అతిథులుగా 23న ప్రముఖ కవి, రచయిత పి.భాస్కరయోగి, 24న భారతీయం సత్యవాణి, 25న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కాకినాడ పీఠం శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు హాజరయి భక్తులకు వారి సందేశాలను తెలుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాయజ్ఞం పూజా కార్యక్రమాల్లో పట్టణ ప్రజలతో పాటు చుట్టూర ప్రాంతాల ప్రజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది మాధవరెడ్డి, ఆధ్మాత్మిక సేవామండలి సభ్యులు మ్యాడం వెంకటేశం, బార్వాద్ కృష్ణ, గిరిధర్‌రెడ్డి, రాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

**-విజేతలుగా హిమాయత్‌నగర్ యూత్ జట్టు**



**మొయినాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని మేడిపల్లి గ్రామంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కబడ్డీ జట్టులు పాల్గొన్నాయి. సోమవారం మేడిపల్లి గ్రామంలో యువకులు ఈ టోర్నమెంట్‌ను ఆర్గనైజర్‌లుగా సాయి, కిరణ్, రమేష్, నవీణ్, రామ్, రాజు, మల్లేష్, హరీష్ లు కలిసీ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు, మండలం నుండి మొత్తంగా 20 జట్టులు పాల్గొన్నాయి. ఫైనల్‌లో హిమాయత్‌నగర్ జట్టు, చిన్నమంగళారం జట్టు పోటీపడ్డాయి, ప్రథమ విజేతలుగా హిమాయత్‌నగర్ గ్రామ కబడ్డీ జట్టు నిలిచారు. రన్నరఫ్‌గా చిన్నమంగళారం జట్టు నిలిచారు. తృతియ విజేతలుగా మేడిపల్లి గ్రామ జట్టు నిలిచారు, మొత్తం టోర్నమెంట్‌లో మొత్తంగా అద్బుతంగా ప్రతీభ కనబరిచిన హిమాయత్‌నగర్ జట్టు ప్రమోధ్, భెస్ట్ డిఫెన్‌డర్‌గా బంటీ, భెస్ట్ ఆటగాడిగా అరవింద్ అద్బుతమైన ప్రతీభను కనబరిచారు, ఈ సందర్భంగా హిమాయత్‌నగర్ అంబేద్కర్ యూత్ ప్రసిడెంట్ కంజర్ల శేఖర్ మాట్లాడుతూ మండల స్ధాయిలో హిమాయత్‌నగర్ గ్రామం తరుపున పాల్గొని అద్బుతమైన ప్రదర్శన కనబర్చి విజేతలుగా నిలిచి వారందరికి ప్రత్యేకంగా అభినందించారు, సోమవారం సాయంత్రం వారందరిని ప్రత్యేంగా సన్మానించారు, అనంతరం అయన మాట్లాడుతూ హిమాత్‌నగర్ భవిష్యత్‌లో ఇంకా మంచి విజయాలు సాధించాలని, పుట్టిన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో హిమాత్‌నగర్ జట్టు క్రీడాకారులు, ప్రమోధ్, అరివింద్, బంటి, అరుణ్ చారి, అరుణ్ కుమార్, బన్నీ, అన్‌షల్, భెంజ్‌మెన్‌లు హిమాత్‌నగర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కొండ వెంకటరంగారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

**-చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ళ, డిసెంబరు 12, ప్రభాతవార్త**
తెలంగాణ కోసం కొండ వెంకటరంగారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కొండ వెంకట్‌రంగారెడ్డి 132వ జయంతి వేడకల్లో భాగంగా సోమవారం చేవెళ్ళ మండల కేంద్రంలోని అయన విగ్రహనికి పూల మాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... నిజాం ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా పనిచేసి మహిళ కోసం వారసత్వ హక్కులు కల్పించిన ఘనత అయనకే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అప్పట్లోనే ఎంతగానో కృషి చేశారన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవతం కూడ గడిపారన్నారు. తెలంగాణ అత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనం కొండ వెంకటరంగారెడ్డినే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి,భాస్కర్, అభిషేక్‌రెడ్డి,క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ళ మండల కేంద్రంలోని కొండ వెంకట్‌రంగారెడ్డి 132వ జయంతిని పునర్కరిచంకుని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందించిన ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పట్నం

**బొంరాస్‌పేట్,డిసెంబర్12,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గోని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివాహ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదకుటుంబాల కోసం రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మాక సంక్షేమ పథకం కళ్యాణలక్ష్మి అన్నారు.మండలానికి చెందిన 50మంది లబ్దిదారులకు సోమవారం నాడు అయన చెక్కులను అందించారు.ఆడపిల్ల పెళ్ళి చేయాలంటే కుటుంబసభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేదని,నేడు సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రతి ఆడబిడ్డకు భరోసానివ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఎంఆర్ఓ షర్మిల,వైస్ఎంపి పి సుదర్శన్‌రెడ్డి,ఎంపిటీసి శ్రావణ్‌గౌడ్,నారాయణరెడ్డి,రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,కోఅప్షన్ సభ్యులు ఖజామైనోద్దీన్,పిఎసిఎస్ డైరేక్టర్ సుభాష్‌రావు,యువజన అధ్యక్షులు మహేందర్, శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ అంజి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవకై ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలి



పోటోరైటప్: దుప్పట్లను అందజేస్తున్న యంపిటిసి, యూత్ సభ్యులు

**పెద్దేముల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
సమాజసేవకై తోడ్పాటును అందించడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని యంపిటిసి యాలటి శ్రీనివాస్, యూత్ ఐకాన్ సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు మెంబర్లు మోహిద్, కిరన్‌లు పిలుపునిచ్చారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో యూత్ అధ్వర్యంలో సోమవారం వికలాంగులకు, వృద్దులకు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ సంపాదనలో కొంతనైన పేదలకు సహాయం చేస్తే అందులో కలిగే తృప్తి మరేందులోలేదని అన్నారు. సమాజసేవకు పాటుపడితే మానవ జీవితానికి నిజమైన పరమార్థము లభిస్తుందని అన్నారు. ఎందరో అభాగ్యులు కూడు, గూడు, గుడ్డలేని పరిస్థితులలో ఉన్నారని, వారికి చేయూతనందించడానికి ముందుకు రావాలని అన్నారు. నవసమాజ నిర్మాణములో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యాక్షుడు అయాజ్, సభ్యులు మహేందర్,శేఖర్, గోపి, గిడ్డ నవీన్, దత్తు,బాలు,అక్రమ్,ముజామిల్, రమేష్, నరేష్, ఉదయ్.రాజు, పేరోజ్, అజయ్,మాజీ ఉపసర్పంచ్ ఖలీల్ పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ గోడ పత్రిక విడుదల



గోడ పత్రికను విడుదల చేస్తున్న ఎంఈఓ

**కొందుర్గు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలకు సంబంధించి గోడ పత్రికను సోమవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి కిష్టారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత టీఎస్‌యూటీఎఫ్ ఎన్నో ఉద్యమాలను చేసి ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కారించటానికి కృషి చేసిందన్నారు. జనవరి 11, 12, 13,వ తేదీలలో హైదరాబాద్‌లోని నాగోల్‌లో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శివారెడ్డి, వంశీకృష్ణ, శరత్‌కుమార్, రాములమ్మ, శ్రీదేవి, ఎ.ప్రకాష్, ఖలీద్ పాల్గొన్నారు

## అయ్యప్ప శరణంతో మార్మోగిన శంకర్‌పల్లి పట్టణం



అయ్యప్ప స్వామి విగ్రహం ఊరేగింపు పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కలే యాదయ్య, మాజీ శంకర్‌పల్లి సర్పంచ్ సాత అత్మలింగం తదితరులు

**శంకర్‌పల్లి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి పట్టణంలో హనుమాన్ మందిరం నుంచి అయ్యప్ప దేవాలయం వరకు అయ్యప్ప స్వామి విగ్రహం ఊరేగింపు కనులపడువగా జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కలే యాదయ్య, మాజీ శంకర్‌పల్లి సర్పంచ్ సాత అత్మలింగం, శంకర్‌పల్లి మునిసిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి,అయ్యప్ప సేవ సమితి సభ్యులు విశ్వేశ్వర్, దండు మోహన్ గురుస్వామి, శేకర్‌గురుస్వామి,మిర్యాల శ్రీనివాస్ గురుస్వామి, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రజని శ్రీనివాస్, కనకంటి జంగయ్య స్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిస్వామి, పెంటయ్య, స్వామి, లింగం స్వామి, జులకంటి పందురంగా రెడ్డి, శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్‌సాత ప్రవీణ్‌కుమార్, సాత రాఘవేందర్,రాంరెడ్డి, మాడపాటి చంద్రమౌళి స్వామి,ముకుంద్‌గౌడ్, స్వామి పాల్గొన్నారు.

## రూట్ మ్యాప్ బోర్డును ప్రారంభించిన జెడ్‌పిటీసి

**బొంరాస్‌పేట్,డిసెంబర్12,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని గట్టేగానితాండ గ్రామపంచాయతీ అనుబంధతాండలు నార్శనాయక్‌తాండ,దరికిందితండా,గట్టేగనితండాలకు రూట్ మ్యాప్ బోర్డును జడ్‌పిటీసి చౌహాన్ అరుణ దేషుసోమవారం నాడు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉపసర్పంచ్ కిష్టునాయక్,ఎల్ఎచ్‌పిఎస్ నాయకులు సూర్యనాయక్,నర్సింహనాయక్, వంకర్‌నాయక్,రాందాస్ నాయక్,సునీల్,రామునాయక్,తదితరులు పాల్గొన్నారు.



రూట్ మ్యాప్ బోర్డులను ప్రారంభిస్తున్న నాయకులు.



ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను కలిసిన పిఆర్‌టియు సభ్యులు

## ఎమ్మెల్యేను కలిసిన పిఆర్‌టియు నేతలు

**హుస్నాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్‌ను హన్మకొండలోని నివాసంలో పిఆర్‌టియు జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పిఆర్‌టియు సంఘం పని తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మోకాలికి శస్త్రచికిత్స విషయం గురించి ప్రస్తావించి ఆరగ్యో స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, అక్కన్నపేట మండల అధ్యక్షులు లావుడ్యా కిషన్‌నాయక్, హుస్నాబాద్ మండల అధ్యక్షులు పంజా రాజమల్లు, చిన్నకోడూరు మండల అధ్యక్షులు పల్లె శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



మల్లంపల్లి, రేగొండ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని మల్లంపల్లి, రేగండ గ్రామాల్లో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆదేశాలకు అనుగుణంగా సోమవారం పిఎండి ప్రభాకర్‌రావును అక్కన్నపేట బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి భర్త మాలోతు లక్ష్మిభీలూనాయక్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర భంగా ఈ రెండు గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల అంచనా వ్యయాలను అప్పటించి నియమించాలని విన్నవించుకున్నారు.

## కుష్టువ్యాధిపై సర్వే



న్యాల్‌కల్‌లో కుష్ఠువ్యాధిపై సర్వే చేస్తున్న పిహెచ్‌సి బాధ్యులు

**న్యాల్‌కల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** కుష్ఠువ్యాధిని నిర్మూలించేందుకు నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమం పూర్తి కావచ్చింది. న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నె 6వ తేదీ నుంచి కుష్ఠువ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నెల 22వ తేదీ వరకు గ్రామాల్లో సర్వేనిర్వహించనున్నట్లు డాక్టర్ పేర్కొన్నారు. వ్యాధి గ్రస్తులు అధైర్యపడకుండా ముందుకు వస్తే చికిత్స అందుకుని వ్యాధి నయమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆస్పత్రి బాధ్యులు వివరించారు.

## తెలంగాణ యువసేన కమిటీ ఏర్పాటు



తెలంగాణ యువసేన నూతన కమిటీ

**నాగల్‌గిద్ద, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో సోమవారం తెలంగాణ యువసేన యూత్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బ్రదర్ దేవిదాస్, ఉపాధ్యక్షుడిగా సంజీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువసేన యూత్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రకాంత్, ఉపాధ్యక్షులు బాలజీలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటిని శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## ఎస్ఐను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



ఎస్ఐ దశరథ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్

**నాగల్‌గిద్ద, డిసెంబరు 12, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాకు ఎస్ఐగా బదిలీపై వచ్చిన ఎస్ఐ దశరథ్‌ను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఎస్ఐకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, సర్పంచులు గుండేరావు పాటిల్, అనిల్ పాటిల్, విఠల్‌రావు, నాయకులు స్వామిదాస్, మనోహర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం : అజయ్‌శర్మ

**బెజ్జంకి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ 5వ విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర ముగింపు సమావేశం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని అ పార్టీ నాయకులు సొల్లు అజయ్ వర్మ అన్నారు. ముగింపు సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద ్కర్ సర్కిల్‌లో సోమవారం ముగింపు సభను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దోనె అశోక్, శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, సంపత్, వెంకటేశం, భూమయ్య, శ్రీనివాస్, రవి, సాగర్, భాస్కర్‌రెడ్డి, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను అవిష్కరిస్తున్న బిజెపి శ్రేణులు

# సమస్యల పరిష్కారినికే పాలకవర్గం పర్యటన

### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలోని అన్నివార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకవర్గం పర్యటన చేస్తుందని చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం నేడు ఏడవ సోమవారం కూడా కొనసాగింది. అందులో భాగంగా పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని 10వ వార్డులో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు జితేందర్‌గౌడ్ తెలిపారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను స్వీకరించారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా, వీధి దీపాలు, మురికి కాలువల నిర్మాణం, అవసరమున్న వీధులలో సీసీ రోడ్లు తదితర



వార్డులోని సమస్యలను తెలుసుకుంటున్న చైర్మెన్ జితేందర్‌గౌడ్ మరియు పాలకవర్గం

విషయాలలో పనితీరు మెరుగుపరుచుటకు గాను సత్వర చర్యలు చేపడతామన్నారు. స్వల్పకాలిక సమస్యలు సత్వరం చేపడుతున్నామని, దీర్ఘ కాలిక సమస్యలు మున్సిపాలిటీకి మంజూరైన నిధులను బట్టి ఏసమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమపద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. కాగా 10వ వార్డులో ప్రజలనుండి వచ్చిన ప్రతి సమస్యను వింటూ పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఆసరా పింఛనుదారులు, వాటర్ లీకేజ్, నూతన కరెంటు స్థంబాల ఏర్పాటు తదితర సమస్యలు తన దృష్టికి రాగానే వారం లోపు సమస్యలను పరిష్కాస్తామని ఆయన హామి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పుట్టి విజయ లక్ష్మి యాదగిరి, 10వ వార్డు కౌన్సిలర్ చింతల రాధాభవాని యాదగిరి, కౌన్సిలర్స్ చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాం రెడ్డి, నాయకులు చింతల యాదగిరి, దేవుని రాజు, చంద్రపు కొండల్‌రెడ్డి, బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డితో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రసమయి, తదితరులు

## వైభవంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**బెజ్జంకి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, ద్యావనపల్లి మంజుల, కచ్చు రాజయ్య, పుర్మ సుధీర్‌రెడ్డి, పాకాల మహిపాల్ రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, దీటి రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జిడిపల్లి రవికి సన్మానం



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న యాదవసంఘం సభ్యులు

**అక్బర్‌పేట భూంపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిడిపల్లి రవిని యాదవ సంఘం నాయకులు కుర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి బల్తె వెంకటేశం, జిల్లా కార్యదర్శి చౌదర్‌పల్లి మహంకాళి, అక్బర్‌పేటభూంపల్లి సంఘం కార్యదర్శి పయావుల భూమయ్య, మహంకాళి, పర్షరాములు సోమవారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యం



భూమి పూజ చేస్తున్న జడ్పిటిసి రవీందర్‌రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** దుబ్బాక అభివృద్ధి కేవలం మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమని దుబ్బాక జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎస్‌సి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవిందర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ రోజున మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా జడ్పి చైర్ పర్సన్ రోజాశర్మలను గ్రామ ఎస్‌సి కుల సభ్యులు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు కోరగా నిధుల మంజూరికి హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఎంపి రూ.5 లక్షలు, జడ్పి చైర్ పర్సన్ రూ.5 లక్షల నిధులను మంజూరి చేయగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. తమ కోరిక మేరకు నిధులు మంజూరి చేసిన ఎంపి ప్రభాకర్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ రోజా శర్మలకు ఎస్‌సి కుల సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీగల మంజూలబాలనర్స గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్న సంజీవ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటి సభ్యులు గుర్రాల శ్రీనివాస్, కర్ణకర్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## పిజి కళాశాల పక్కా భవన నిర్మాణానికి 10 ఎకరాల భూమి మంజూరు : ఎమ్మెల్యే

**నర్సాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో పిజి కళాశాల పక్కా భవన నిర్మాణానికి 10 ఎకరాలను మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పిజీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో చర్చించి పదిఎకరాల స్థలంలో పిజీ కళాశాల పక్కా భవనం నిర్మాణం కోసం మంజూరైన 20 లక్షల నిధులు విడుదల చేయడానికి కృషి చేస్తానన్నారు. ఎక్కడలేని విదంగా అన్ని హంగులతో కళాశాలను న్మిర్మిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా మంజూరు చేసిన పిజీ కళాశాలలో ప్రొఫెసర్ సలహాలు, సూచనలతో ముందుకు సాగుతానని తెలిపారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటి డైరక్టర్ వై.జె .జయప్రకాష్ మాట్లాడుతూ నర్సాపూర్ పిజీ కళాశాల నిర్మాణానికి 10 ఎకరాల భూమి మంజూరు కావడం శుభపరిణామమని అన్నారు. నర్సాపూర్ పిజీ కళాశాలలో ప్రపంచంలో డిమాండ్ ఉన్న అన్ని సబ్జెక్టులున్నాయని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పిజీ కళాశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, నాయకులు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి వ్యక్తి మృతి

**అక్బర్‌పేట భూంపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నీటితొట్టిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్ళపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. సంఘటనకు సంబందించిన వివరాలు భూంపల్లి ఏఎస్ఐ బీక్యా నాయక్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. గామానికి చెందిన దూలం రాజలింగంగౌడ్(37) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం వ్యవసాయ పనులు చేసుకున్న తరువాత గ్రామంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ఉన్న పెద్ద నీటి తొట్టి వద్దకు స్నానం చేయడానికి తొట్టిలోకి దిగగా నాచు ఉండడంతో ప్రమాదవశాత్తు కాలుజారిపడి మృతి చెందాడు. అటువైపు వెళ్లిన గ్రామస్తులు నీటితొట్టిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని నీటి తొట్టి నుండి బయటికి తీసి శవపరీక్ష నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య శ్యామల, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి తండ్రి ముత్తాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భూంపల్లి ఏఎస్ఐ బీక్యా నాయక్ తెలిపారు.

## ఇన్నోవాను ఢీకొన్న హోండా క్రెట కారు

### నలుగురికి స్వల్ప గాయాలు



జాతీయ రహదారిపై బోల్తాపడిన కారు దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్ద ప్రమాదం తప్పింది. సోమవారం మధ్యాహ్నం న్యాల్‌కల్ మండలం రేజింతల్ గ్రామ శివారులోని శ్రీసిద్ధివినాయక ఆలయంలో దర్శనం చేసుకుని వికారాబాద్ వైపు హోండా క్రెటా కారులో వెళుతున్న క్రమంలో పట్టణ శివారులోని బైపాస్ రోడ్డుపై యూటర్న్ తీసుకుంటున్న ఇన్నోవా కారును ఢీకొంది. ప్రమాదంలో క్రెటా కారు బోల్తా పడుతూ రోడ్డు పక్కన గుంతో పడిపోయింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో జహీరాబాద్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. బోల్తాపడిన వాహనాన్ని ఎల్అండ్‌టి పెట్రోలింగ్ సిబ్బంది క్రేన్ సహాయంలో అక్కడి నుంచి తొలగించారు.



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న తండావాసులు

## నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ.96 కోట్లు

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిన

**నారాయణఖేడ్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు తండాలకు రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు రూ. 96 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణ ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నారాయణఖేడ్ నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. నారాయణఖేడ్‌లో రెండు రోజుల క్రితమే కొన్ని కోట్ల నిధులు మంజూరు కాగా తాజాగా మరికొన్ని నిధులు మంజూరయ్యాయన్నారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గానికి 2014లో రూ. 25 కోట్లు, 2018లో రూ. 15 కోట్లు మంజూరు కాగా, జనవరి 2022 లో రూ. 8.50 కోట్లు, జులైలో రూ.22 కోట్లు, తాజాగా రూ. 25.50 కోట్లు మంజూరయ్యాయి. మొత్తం కలుపుకుని రూ.96 కోట్ల నిధులు సిఎం కేసీఆర్ ఖేడ్ ప్రాంతానికి కేటాయించారని ఎమ్మెల్యే అన్నారు. ఖేడ్ మండల భారస అధ్యక్షులు పరమేష్, కమిటీ అధ్యక్షులు రవీందర్‌నా యక్, వెంకటేశం సేట్, సర్ధార్ రాథోడ్, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి గిరిజనులు సన్మానం

నాగల్‌గిద్దా మండల పరిధిలోని ఆయా గిరిజన తండాలకు చెందిన గిరిజననాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి, రోషన్‌రెడ్డికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థి

**నర్సాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** సోమవారం మెదక్‌లో జరిగిన మారథన్ రన్ క్రాస్ కంట్రీ 2 కిలో మీటర్లు, 6 కిలో మీటర్ల పరుగు పందెంలో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులు వై.పవన్ 2 కిలో మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, డి.నరేశ్ 2 కిలో మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, జె.సురేశ్ 6 కిలో మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, కె.కృష్ణ 6 కిలో మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకాలు సాధించారు. కాగా 2 కిలో మీటర్ల పరుగుపందెంలో గెలుపొందిన పవన్ గురుకుల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ బిక్షమయ్య తెలిపారు. ఈ నెల 18న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పవన్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈమేరకు ప్రిన్సిపాల్ బిక్షమయ్య, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, చార్లెస్, సుజాత, రాజు, షానా వాజ్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.



చెరుకు పంటపై సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ హేమ ప్రభ

## జాగ్రత్తలు పాటిద్దాం..అధిక దిగుబడులు సాధిద్దాం

### చెరుకు పరిశోధన స్థానం శాస్త్రవేత్త హేమ

**న్యాల్‌కల్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** చెరుకు పంట దిగుబడి, పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై కోయంబత్తూర్ చెరుకు పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ హేమప్రభ పలు సూచనలు చేశారు. సోమవారం బసంత్‌పూర్-మామిడ్గి గ్రామాల శివారులోని వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రంలోని ఆవరణలో పండిస్తున్న చెరుకు పంటను ఆమె పరిశీలించి తెలంగాణ చెరుకు శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్‌తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చెరుకు పంటను చక్కర కర్మాగారాలకు తరలించేందుకు పంటను నరికేందుకు కూలీలు అందుబాటులో లేక రైతన్నలు అవస్థలు పడుతున్నట్లు గుర్తించామని, చెరుకును నరికేందుకు యంత్రాలను ఉపయోగించాలని సూచించారు. చెరుకు పంటలో పూత అధికంగా వస్తోందని, అందుకు 500 పిపియం మందుని పంట ఎదుగుదల దశలో రెండుసార్లు పంటపై పిచకారి చేయాలని సూచించారు. అధిక దిగుబడి వచ్చే పంట రకాలపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ యం విజయ్‌కుమార్, చక్కర కర్మాగార ప్రతినిధులు ట్రైడెంట్ షుగర్స్ ప్రతినిధి త్యనారాయణరెడ్డి, గాయంత్రి షుగర్స్ ప్రతినిధి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహన

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా చట్టాలు, సాధికారతపై అవగాహన కల్పించారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిదర్‌రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె.హన్మంతరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ విద్యను అందుకుంటున్న మహిళలు చట్టాలపై అవగాహన పొందిఉండాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యను ఆర్జించి కుటుంబ పేరు ప్రతిష్టలకు పునాదులు వేయాలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హమేరా, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తగరపు శ్రీనివాస్ నియామకం

**హుస్నాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త :** హుస్నాబాద్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా తగరపు శ్రీనివాస్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్‌గౌడ్ ఉత్తర్వులు పంపినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. పార్టీ ఉత్తర్వుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెబుతూ ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**అక్కన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఆదివారం మరణించిన చల్లగొండ కమలమ్మ (95) వారి కుటుంబానికి దహన ఖర్చుల నిమిత్తం గ్రామ అభివృద్ధి కమిటీ 5వేల రూపాయలను ఆర్థిక సాయమందించింది. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ గద్దల రమేష్, సభ్యులు ఇల్లందుల లావణ్య, పత్తపాక లావణ్యత్రిమూర్తి, కోఆప్షన్ సభ్యులు ఆవుల చినవెంకటయ్య, గెంటే అయిలయ్య, వెల్డి రంగారావు, పచ్చిమట్ల వెంకటపతి, చల్లగొండ చిన్నస్వామిరావు, చల్లగొండ కిషన్‌రావు, ఎరుకల లింగమూర్తి, వొల్లాల రవి, గాదర్ల కుమారస్వామి, విఆర్ఏ శ్రీనివాస్, ముత్తినేని సత్యనారాయణరావు, కారోబార్ చుంచు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**బెజ్జంకి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూడెం గ్రామంలో పర్యటించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మూడెకరాల భూమికోసం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన మహాంకాళి శ్రీనివాస్ కుటుంబీకులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని మాట ఇచ్చిన టిఆర్ఎస్ సర్కారు పూర్తిగా మరిచిపోయిందన్నారు. నియోజకవర్గంలో దళితులకు పంచేందుకు భూమి లేందటూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎకరాల్లో ఫాం హౌజ్ ఎలా ఏర్పాటు చేసుకున్నారని ప్రశ్నించారు. భూమి పంపిణీ చేసిన కొందరికి హద్దులు చూపించకుండా పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.

### బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 59 కోట్లు మంజూరు

**నర్సాపూర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలో గిరిజనతండాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనుల కోసం రూ. 59 కోట్లు మంజూరు చేయడం జరిగింది. దీంతో గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటీసి బాబ్యానాయక్, గిరిజన ప్రజాప్రతినిధులు సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డిని శాలూవాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, గిరిజన నాయకులు రాజేందర్ నాయక్, సురేశ్‌నాయక్, సర్పంచ్‌లు ఉమ్లానాయక్, బాల్‌శెట్టి, నాయకులు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **VANGA VEERA RAGHAVA REDDY S/O. LATE. VANGA LAKSHMANA REDDY,** aged about 57 years, Occ: Business, Resident of H.No. 15-21-48/17/301, Datta Sai Nilayam, Balaji Nagar, Kukatpally, Hyderabad has approached the Shriram Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **VANGA VEERA RAGHAVA REDDY S/O. LATE. VANGA LAKSHMANA REDDY** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot Nos. 3,4,5 & 6, thus all the four plots admeasuring area 172.66 Sq.yds., bearing in Sy.No. 100/U, Situated at Maddikunta Village & G.P., Sadasivpet Mandal, Sangareddy District., and bounded by: **NORTH :** 15' Wide Road. **SOUTH:** National Highway Road No.65 with 100'R/c. **EAST :** 30' Wide Road. **WEST :** Plot No.2.

**Sd/-R.VENKATESHWAR RAO**
Advocate
#5-3-29, Near RamalayamTemple,
Kukatpally, Hyderabad-72.
**Cell: 9391093566, 8519985749.**
Email Id: venkateshwarraoadv@gmail.com

**PUBLIC NOTICE**

The General public hereby informed that my client **Smt. VEENA RAO BHANAVATHU W/o. Bhudda Rao Bhanavathu** is intending to purchase the below mentioned Scheduled of the property from Sri. BOLLEPALLI BALAKRISHNA S/o. Balaram R/o. Singannaguda, Mulugu Mandal, Siddipet District, Telangana State and my client have paid in advance towards part sale consideration.
All the persons having any claim, objection, right etc., against to or in respect of the said property or any part thereof by way of inheritance, mortgage, sale, exchange, gift, liens, lease. Charge, trust maintenance, possession, easement or otherwise howsoever are hereby required to make the same known in writing with connected documents, to the undersigned at the address given below within a period of 10 (TEN) days from the date of publication here of failing which the sale will be completed without reference to such claims and the same if any will be deemed to have been waived.

**SCHEDULE OF THE PROPERTY**

All that land measuring Ac.0-14 Gts in Survey No.120/AA/A and Ac.0-11 Gts in Survey No.121/A/B total admeasuring Ac. 0-25 Gts situated at Sigannaguda Village, Mulugu Mandal, Siddipet District by virtue of T.S. Pass book No. T.10160040061/138 and bounded as follows:- **Boundaries for the Survey No. 121/A/B:** NORTH: Agricultural land belongs to Pochampalli Narsa Goud, SOUTH: Agricultural land belongs to Dhara Rani, EAST: Sastrulla Patta Bhoomi, WEST: Agricultural land belongs to Dhamani Satteaiah. **Boundaries for the Survey No. 120/A/A/A:** NORTH: Agricultural land belongs to Dhara Rani, SOUTH: Road from Vantimamidi to Medchal, EAST: Agricultural land belongs to Sastrullapette Begari Balaram, WEST: Agricultural land belongs to Begari Pochaiah.

**Sd/- G. DURGA PRASAD, Advocate**
Plot No.308, Street No.8-N,
Bhavani Nagar, Kapra, ECIL Post,
Hyderabad-62, **Cell No:9849708498**

